క్లుప్తంగా

మొక్కల పెంపకంతోనే ఆరోగ్యం



ఫిరంగిపురం: మొక్కల పెంపకంతో స్వచ్ఛమైన గాలి వీచి ఆరోగ్యం చేకూరుతుందని ల్యాంప్ సంస్థ డైరెక్టర్ సాల్మన్‌పాల్ అన్నారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని ఉర్దూ పాఠశాలలో శనివారం వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని జీవ వైవిధ్య మండలి, ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటేకార్యక్రమం నిర్వహించారు. సాల్మన్‌పాల్ మొక్కలు నాటడం వలన కలిగే లాభాలు, వాటిని నరికేయడం వల్ల కలిగేనష్టాలు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ శౌరీలు, కె.ఆనంద్, రఫీ, మీరావలి, సుభానీ, కరీముల్లా, షరీఫ్, చాంద్ బాషా, ఇక్బాల్, బాజీలు పాల్గొన్నారు.

అన్న ప్రసాద భవన శ్లాబ్ పనులు ప్రారంభం



మంగళగిరి : నగరంలోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి అన్న ప్రసాద భవనం శ్లాబ్ నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ నగరానికి చెందిన దేవతి భగవన్నారాయణ సుమారు రూ.70 లక్షలతో అన్నప్రసాద భవనాన్ని నిర్మించడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి పలు కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎ రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఎమ్మెల్యే ఆర్కే ఆర్థిక సాయం

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్‌లో హమాలీల మేస్త్రీగా పనిచేస్తున్న మేకల నాగేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతుండగా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి రూ.20వేల ఆర్థిక సాయం ప్రకటించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణలు బాధితుడికి ఆ మొత్తాన్ని శనివారం అందజేశారు. కార్యక్రమంలో దుగ్గిరాల సర్పంచ్ బానావత్ ఖుషీబాయి, వైఎస్సార్ సీపీ నాయకులు కంభంపాటి క్రాంతికుమార్, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు దానబోయిన వెంకటేశ్వరరావు (డీవీఆర్), దాసరి వీరయ్య, బాణావత్ వెంకటేశ్వరనాయక్, ఆత్మకూరి నాగేశ్వరరావు, తాడిబోయిన వెంకటరావు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాలలో శరవేగంగా అభివృద్ధి పనులు



తాడేపల్లిరూరల్: దుగ్గిరాల గ్రామ పరిధిలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. దుగ్గిరాల గ్రామ పరిధిలో సుమారు రూ.1.5 కోట్లతో రహదారులు నిర్మిస్తున్నట్లు ఏఈ రమేష్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) తన సొంత నిధులతో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. పెనుమూలి ఎస్సీ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులు ఎమ్మెల్యే ఆర్కే సొంత ఖర్చులో చేపట్టారు. ఎమ్మెల్యే ఆర్కే సొంత నిధులతో చేస్తున్న కృష్ణ పశ్చిమ డెల్టా మెయిన్ కాలువ (పెరుకలపూడి) హెడ్ స్లూయిస్ మరమ్మతు పనులు చివరి దశకు చేరుకున్నాయి. రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి నిధులు సుమారు రూ.45 లక్షల వ్యయంతో చిలువూరు గ్రామంలో నూతన బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టారు.

పత్తిలో అంతరపంటల సాగుపై శిక్షణ



ఫిరంగిపురం: మండలంలోని వేములూరిపాడులో బి.శేషకుమారి పొలంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బందికి డీపీఎం రాజకుమారి పత్తిలో అంతర పంటలసాగుపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాజకుమారి మాట్లాడుతూ పత్తిపంటలో మొదట పచ్చిరొట్ట పైర్ల కింద నవధాన్యాలు వేసుకొని 45 రోజులకు దున్నించాలని చెప్పారు. పొలం చుట్టూ సరిహద్దు పంటగా జొన్న, సజ్జ, బెండలు వేసుకోవాలన్నారు. ఆరు వరసలు ప్రతి ఒక సాలు కింది వేయడం ద్వారా భూమిలో నత్రజని స్థిరీకరించబడుతుందని చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం జానకమ్మ, ఎన్ఎఫ్ఏలు, మోడల్ మేకర్స్, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్సార్



మంగళగిరిలోని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు



మంగళగిరి మార్కెట్ యార్డులో జరిగిన కార్యక్రమంలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు, ఆప్కో చైర్మన్ చిరంజీవి



రేపూడిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, సమన్వయకర్త కె.సురేష్‌కుమార్, పరిశీలకుడు బి.బ్రహ్మానందరెడ్డి

- వైఎస్సార్ కలలను సాకారం చేస్తున్న సీఎం జగన్
- వాడవాడలా వైఎస్సార్ జయంతి వేడుకలు
- పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు
- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

మంగళగిరి: రాష్ట్ర చరిత్రలో పేద ప్రజల అభివృద్ధికి నిరంతరం పాటుపడి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) పేర్కొన్నారు. శనివారం మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు చేశారు. తొలుత ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకలలో ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, దుగ్గిరాల జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, మంగళగిరి మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మిలతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహంతోపాటు మార్కెట్ యార్డు, ఆత్మకూరు జాతీయ రహదారి వద్ద కల వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయాలను ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చుతుండడం అభినందనీయమన్నారు. వైఎస్సార్ పేదలకు విద్య, వైద్యం ఉచితంగా అందించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని నమ్మి ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల మనస్సులతో నిలవడంతోపాటు ప్రతి ఇంటిలోని దేవుడి గుడిలో దేవుడిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో మంగళగిరి జేసీఎస్ కన్వీనర్ మహ్మద్ ఫిరోజ్, మంగళగిరి రూరల్ జేసీఎస్ కన్వీనర్ అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి, పార్టీ మహిళా నాయకులు సంకె సునీత, మల్లవరపు సుధారాణి, ఆత్మకూరు మాజీ సర్పంచ్ బొమ్ము శివరామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ కలకోటి స్వరూపరాణి, పార్టీ నాయకులు మార్కెట్ యార్డు డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు. ఆత్మకూరులో ఎమ్మెల్యే ఆర్కే అందజేసిన తోపుడు బండ్లను ఇద్దరికి, ఇక దివ్యాంగుడి మూడు చక్రాల బండిని పార్టీ నాయకులు అందజేశారు. నవులూరులో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి మార్కెట్ యార్డు మాజీ చైర్‌పర్సన్ దొడ్డక శివపార్వతి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో శివాలయం చైర్మన్ గంగయ్య, నాయకులు తోట సాంబ, దొడ్డక కృష్ణ, తాడిబోయిన సురేష్‌లు పాల్గొన్నారు. కురగల్లులో పార్టీ నాయకుడు తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

నగరంలోని మెయిన్‌బజార్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ సలీమ్, హనుమంతరావు, కృష్ణారావు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్సార్

ఫిరంగిపురం: పేదల పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. వేములూరిపాడు, ఫిరంగిపురంలోని శాంతిపేట, రేపూడిల్లో, అల్లంవారిపాలెం, 113తాళ్లూరు గ్రామాల్లోని పలు ప్రాంతాల్లో డాక్టర్ వైఎస్సార్ విగ్రహాలకు జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా, నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్, పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రిస్టినా మాట్లాడుతూ ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్పనాయకుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతిగా చిరస్థాయిగా నిలిచారన్నారు. ఆయన ఆశయాల సాధనలో ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. అనంతరం ఫిరంగిపురంలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు డి.కత్తిరేణమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, వైస్ ఎంపీపీ జి.చంద్రం, చిట్టా అంజిరెడ్డి, పి.జేమ్స్ ఇన్నయ్య, కె.చిన్నప్పరెడ్డి, డి.సురేష్, లక్ష్మయ్య, చేవూరి రామమోహన్‌రెడ్డి, పాలపాటి రఘు, సీహెచ్ రూతు, దిలీప్‌రెడ్డి, కె.శ్రీనివాసరెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, వీరయ్య, డి.మెల్కియా, టి.కృష్ణ, సీహెచ్, సాంబిరెడ్డి, కె.రామారావు, కె.ఆనంద్, హేమలతారెడ్డిలు పాల్గొన్నారు.

తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ, రూరల్ ప్రాంతాల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను శనివారం వాడవాడలా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నేతలు, ఆయన అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తూరు వైఎస్సార్ సెంటర్‌లో ఉన్న డాక్టర్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బ్రహ్మానందపురంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి జేసీఎస్ పట్టణ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్‌రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రకాష్‌నగర్‌లో జిల్లా కార్యదర్శి జీలగ పెదగాలయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. డోలాస్‌నగర్‌లో పప్పి ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముగ్గురోడ్డు సెంటర్‌లో ఎస్సీ విభాగం పట్టణ కన్వీనర్ ముదిగొండ ప్రకాష్ ఆధ్వర్యంలోను, మహానాడు 13వ రోడ్‌లో డాక్టర్ వైఎస్సార్, వీఎం.రంగా విగ్రహాల వద్ద మహిళా అధ్యక్షురాలు, ఎస్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పికట్ల సంపూర్ణ పార్వతి, చిన్నపోతుల దుర్గారావు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. తాడేపల్లి వైఎస్సార్ సెంటర్‌లో కళ్లం రాజా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో గుంటూరు జిల్లా సోషల్ మీడియా, ఎస్టీ విభాగం అధ్యక్షుడు మేక వెంకరామిరెడ్డి, మేడ వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల కన్వీనర్లు బత్తుల దాసు, సయ్యద్ రసూల్, తుమ్మపూడి మహేష్‌రెడ్డి, బందావు రుక్మాంగరెడ్డి, బాలసాని అనిల్, చిలికోటి శ్రీనివాస మధు, వైఎస్సార్‌సీపీ నాయకులు భూపతి కిషోర్, కె.ఉదయరాజు, పి.నాగభూషణం, సిహెచ్.అనిల్, నాయుడు ఆటో యూనియన్, జెక్కిరెడ్డి ప్రభాకరరెడ్డి, మాజీ కౌన్సిలర్ లక్ష్మీ రోజా, విజయ, దొంతిరెడ్డి గాంధీ తదితరులు పాల్గొన్నారు.



దుగ్గిరాల మండల కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు



తాడేపల్లి వైఎస్సార్ సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



తాడేపల్లిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు దొంతిరెడ్డి వేమారెడ్డి

ఉండవల్లిలో.....

ఉండవల్లి రెడ్ల బజార్‌లో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్సార్ సీపీ ఎంటీఎంసీ అధ్యక్షుడు దొంతిరెడ్డి వేమారెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ కన్వీనర్ దంటు గోవర్ధన రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమాలు నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు.

వడ్డేశ్వరంలో.....

వడ్డేశ్వరం సెంటర్‌లోని డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు కత్తిక రాఘవరావు, కత్తిక మల్లికార్జునరావు (బుల్లబ్బాయి), వైఎస్సార్ సీపీ కన్వీనర్ గొడవర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు.

- ఇప్పటంలో వైఎస్ రాజశేఖరరెడ్డి, గౌతు లచ్చన్న, వి.ఎం.రంగా, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కటింగ్ నిర్వహించారు.
- కుంచనపల్లిలో వైఎస్సార్ సీపీ కన్వీనర్ మిరియాల రాంబాబు ఆధ్వర్యంలో పలుచోట్ల వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చిలకయ్య, గడ్డం తాతయ్య, డేవిడ్ రాజు, కాపు సంఘం నాయకులు అమరా నాగయ్య తదితరులు పాల్గొన్నారు.
- పెనుమాకలో వైఎస్సార్ సెంటర్, కొత్తూరు సెంటర్లతోపాటు పలు ప్రాంతాల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పార్టీ కన్వీనర్ దామేష్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో సొసైటీ ప్రెసిడెంట్ మేకా శివారెడ్డి, బొక్కా నాని, భుజంగరావు, బషీర్, ప్రభాకరరెడ్డి, అన్నూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.
- చిర్రావూరు లైబ్రరీ సెంటర్, బస్టాండ్ సెంటర్లలో సొసైటీ ప్రెసిడెంట్ మేకల సాంబశివరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కాశీనీడు బాజీ గంగాధర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.
- మెల్లెంపూడిలో రైతుల ఆధ్వర్యంలో దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడికొండూరు మండలంలో...

మేడికొండూరు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మేడికొండూరు, పేరేచర్లలో జరిగిన కార్యక్రమాలలో వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు. రోగులకు పండ్లు పంపిణీ, పేదలకు అన్నదానం చేశారు. సురేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రానికి వైఎస్సార్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేశి నివాళులర్పించారు. కార్యక్రమాలలో జెడ్పీటీసీ సభ్యులు కందుల సిద్దయ్య, ఎంపీపీ మన్నవ స్వప్న రాజేష్, వైస్ ఎంపీపీ భవనం రాజశేఖరరెడ్డి, మండల కన్వీనర్ తాళ్లూరి వంశీకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బాజి, తమనంపల్లి శాంతయ్య, ముత్యాల బాలస్వామి, జంగ్రాసుపల్లి నాగేశ్వరరావు, కొరివి చెన్నయ్య, చంటి బాజి, కొరివి కిషోర్, ఉడతా శ్రీనివాసరావు, కోక అర్జునరావు, దామరచర్ల కిరణ్, అబ్బాస్, ఉడతా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తాడికొండ: దిగంవత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం అని ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా తుళ్లూరులో నిర్వహించిన వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ రూపాయి డాక్టర్‌గా పేదలకు సేవలందించిన వైఎస్సార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అంచెలంచెలుగా ఎదిగి నిస్వార్థ రాజకీయాకు కేరాఫ్‌గా నిలిచి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ బండి ప్రసాద్, నాయకులు శృంగారపాటి సందీప్, కొప్పుల శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ రారాజు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి

తాడికొండ: సంక్షేమానికి రారాజు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలోని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీ మాట్లాడుతూ పేద, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేసి అమరుడైన వైఎస్సార్ పేదల గుండెల్లో ఎప్పుడూ చిరస్మరణీయంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో బహుజన పరిరక్షణ సమితి నాయకులు నూతక్కి జోషి, బొలిమేర శామ్యూల్, పిడతల అభిషేక్, మాదిగాని గురునాథం, పెరికే వరప్రసాద్, మల్లవరపు సుధారాణి, బేతపూడి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల మండలంలో

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల పరిధిలోని గ్రామాల్లో దివంగత నేత, మాజీ ముఖ్యంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. దుగ్గిరాల మండల కార్యాలయంలో ఎంపీపీ దానబోయిన సంతోషరూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దుగ్గిరాల మండలం చింతలపూడి, పెనుమూలి, కంఠంరాజు కొండూరు, ఈమని, మంచికలపూడి, పెదపాలెం, పెదకొండూరు, చుక్కవల్లివారిపాలెం, చిలువూరు, గొడవర్రు, శృంగారపురం, రేవేంద్రపాడు, తుమ్మపూడి, వీర్లపాలెం, పేరుకలపూడి గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈమని గ్రామంలో సుమారు 1500 మందికి అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. పలు గ్రామాల్లో వృద్ధులకు, వికలాంగులకు పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులతోపాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్‌కె బాజి గంగాధర్, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు దానబోయిన వెంకటేశ్వరరావు (డీవీఆర్), దుగ్గిరాల మండల గృహసారథుల జేసీఎస్ కన్వీనర్ శృంగారపాటి రత్నం, సొసైటీ అధ్యక్షులు పాటిబండ్ల కృష్ణమోహన్, వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ నాయకులు షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సరకులు పంపిణీ

తాడికొండ: రైతు బాంధవుడు, పేదల పెన్నిధి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. తాడికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, భారీ కేక్ కట్ చేశారు. 200 మంది పారిశుద్ధ్య కార్మికులు, ఆశ వర్కర్లు, వలంటీర్లకు 25 కిలోల బియ్యం, కూరగాయలు అందజేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ దంపతులను గజమాలతో సత్కరించారు.

కొమ్మినేనికి ఘన సత్కారం

రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని 45 సంవత్సరాలుగా నిస్వార్థ సేవ చేసిన కొమ్మినేని రామచంద్రరావును జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, సురేష్‌కుమార్ దంపతులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు, సర్పంచ్ తోకల సరోజినీ, వైస్ ఎంపీపీ రెడ్డి త్రివేణి, ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ వంగా పోలారెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ దాసరి రాజు, నిడుముక్కల సర్పంచ్ మాదాసు రత్నకుమారి, మాజీ సర్పంచ్‌లు దేవరపల్లి చినపాములు, తమ్మనంపల్లి రాజు, గునుగునూరి సాంబిరెడ్డి, బొంతా ఆదినారాయణ, జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి తోకల నరసింహారావు, పలువురు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య కార్మికులకు బియ్యం, కూరగాయలు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా

బీఎస్ఎన్ఎల్ కేబుల్ వైరు చోరీ

మంగళగిరి: నగర పాలక సంస్థ పరిధిలోని నూతక్కిలో బీఎస్ఎన్ఎల్ కేబుల్ వైర్లను గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. మంగళగిరి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు కార్పొరేషన్ పరిధి నూతక్కిలోని బీఎస్ఎన్ఎల్ టవర్ వద్ద ఉన్న సుమారు రూ.18వేల విలువైన కేబుల్ వైర్లను గుర్తు తెలియని దొంగలు శుక్రవారం అర్ధరాత్రి దొంగిలించుకుని పారిపోయారు. బీఎస్ఎన్ఎల్ సబ్ డివిజనల్ ఇంజినీర్ సూరగాని తిరుపతిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపీ చొరవతో ఇనుప గడ్డర్ల తొలగింపు

మంగళగిరి: మంగళగిరి–తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని కాజలో పూర్వం నుంచి రైతులు పొలాలకు రాకపోకలు సాగిస్తున్న రహదారిని వారం రోజుల క్రితం రైల్వే అధికారులు గడ్డర్లతో మూసి వేశారు. రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతులు తమ సమస్యను ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన రైతుల రాకపోకల ఇబ్బందుల గురించి రైల్వేశాఖ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లారు. ఈ నేపథ్యంలో రైల్వే సిబ్బంది రహదారికి అడ్డుగా వేసిన గడ్డర్లను తొలగించారు. తమ సమస్యను పరిష్కరించి పంట పొలాల రాకపోకలకు ఇబ్బందులు తొలగించిన ఎంపీ అయోధ్య రామిరెడ్డికి పలువురు రైతులు ధన్యవాదాలు తెలిపారు.

లారీని ఢీకొన్న ఆటో



తీవ్రంగా గాయపడిన ఆటో డ్రైవర్ చిన్నయ్య

మేడికొండూరు: రోడ్డుపై వెళ్తున్న లారీని వెనుకగా వస్తున్న ఆటో ఢీకొంది. ఆటో డ్రైవర్‌కు తీవ్రగాయాలైన సంఘటన శనివారం మండలంలోని సత్తెనపల్లి రోడ్‌లోని భీమినేనివారిపాలెం వద్ద జరిగింది. సత్తెనపల్లి నుంచి గుంటూరు వైపు వెళ్తున్న లారీని వెనుకగా వస్తున్న ఆటో ఓవర్ టేక్ క్రమంలో అదుపు తప్పి లారీని బలంగా ఢీకొట్టింది. ఈ సంఘటనలో సత్తెనపల్లికి చెందిన ఆటో డ్రైవర్ అర్వపల్లి చిన్నయ్యకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు అతనిని 108లో గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటనపై మేడికొండూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం



తాడికొండలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా

తాడికొండ: అన్నదాతలకు వ్యవసాయాన్ని చేరువ చేసేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా, వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. తాడికొండ మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో రూ.55 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను వారు శనివారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రైతన్నను రారాజుగా చేసేందుకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఒక్కడుగు ముందుకేసి వ్యవసాయాన్ని పండుగ చేస్తే ఆయన తనయుడుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండడుగులు ముందుకేసి రైతుల చెంతకే చేర్చాడనడంలో సందేహం లేదన్నారు. నకిలీలను అరికట్టేందుకు నియోజకవర్గానికి ఒక అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటుచేసిన జగనన్న చొరవతో రైతులకు ఇకపై నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తోకల సరోజినీ, జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు, పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు కేవీ సత్యనారాయణ, తహసీల్దార్ ఫణీంద్రబాబు పాల్గొన్నారు.

కేసులు ఎత్తివేయాలని కోరడం హర్షణీయం

తాడికొండ: 2017లో మాదిగలు తలపెట్టిన కురుక్షేత్ర మహాసభలో పాల్గొన్న మాదిగ ఉప కులాలపై కక్షపూరితంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎంపీ నందిగం సురేష్ కోరడంపై దళిత విద్యార్థి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఎంపీకి కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. ఎంపీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని, త్వరలో కేసులు ఎత్తివేయడం జరుగుతుందని హామీ ఇచ్చారన్నారు. ఎంపీని కలిసిన వారిలో ఏఎస్‌యూ విద్యార్థి నాయకుడు పిడతల అభిషేక్, చిలువూరు నాగరాజు, పెందుర్తి సౌమ్య, నూతక్కి జోషి, పులి దాసు, పెరికే వరప్రసాద్, మల్లవరపు సుధారాణి ఉన్నారు.